మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్‌గా గౌతమ్ పొట్రు

-స్వాగతం పలికిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి
అక్టోబరు 13, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్‌గా గౌతమ్ పొట్రు బాధ్యతలు

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్‌గా గౌతమ్ పొట్రు నియమితులై శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా నూతన కలెక్టర్ గౌతమ్ పొట్రు బాధ్యతలు చేపట్టారు. ఆయన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య నుంచి చార్జీ తీసుకున్నారు. జిల్లా నూతన కలెక్టర్ గౌతమ్ పొట్రు కు జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ హరిప్రియలు, జిల్లా స్థాయి అధికారులు పుష్పగుచ్చాన్ని అందజేసి ఆయనకు స్వాగతం పలికారు. ఆయన శాసనసభ ఎన్నికల సందర్భంగ జిల్లా ఎన్నికల అధికారిగ కూడ నూతన కలెక్టర్ గౌతమ్ పొట్రు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఆయన సిఇఒ సొసైటీ ఆఫ్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) నుంచి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా గౌతమ్ పొట్రు నియమితులై బదిలీపై విచ్చేసి జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇది ఇలా ఉండగ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన అమోయ్‌కుమార్ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో బదిలీ అయి గురువారం రిలీవ్ అయిన సంగతి తెలిసిందే. ఇక మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్‌గా గౌతమ్ పొట్రు విధులు నిర్వహించనున్నారు.

ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు : కలెక్టర్ గౌతమ్ పొట్రు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శాసనసభ ఎన్నికల సందర్భంగ ప్రత్యేకంగ టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ పొట్రు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పేర్కొంటూ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగ ప్రజల, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగ టోల్‌ఫ్రీనెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో 24గంటల పాటు టోల్‌ఫ్రీనెంబరు 1800 425 2050కు ఫోన్ చేయాలని ఏమైనా ఫిర్యాదులు ఉన్నా చేయవచ్చన్నారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన సువిధ యాప్ కూడ వాడుకోవచ్చన్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బు తరలింపులు, ఇతర ప్రలోభాలకు గురిచేసినట్లు ఎవరైనా గుర్తించినట్లైతే వెంటనే టోల్‌ఫ్రీనెంబరుకు సమాచారం అందించాలన్నారు. వివరాలు గోప్యంగ ఉంచుతామని ఆయన వివరించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని జిల్లాకలెక్టర్ గౌతమ్ పొట్రు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బీఆర్ఎస్ :మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 13 ప్రభాతవార్త : తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఫరూక్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా ఆమె పాల్గొని కార్యకర్తల నుద్దేశించి ఆమె మాట్లడుతూ...ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపినట్లు, రానున్న కాలంలో మరింత అభివృద్ధికి అండగా ఆశీర్వదించాలని మంత్రి కోరారు.బిఆర్ఎస్ పార్టీకి సైనికుల్లా కార్యకర్తల బలం ఉందని ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి గడపకు బీఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు చేరాయని,వారందరినీ కలిసి మరింత మంచి కోసం బీఆర్ఎస్‌కు మద్దతు కోరాల న్నాకం. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు,పార్టీకి మధ్య వారధులుగా పని చేయాలన్నారు. ఇం టింటి ప్రచారం నిర్వహించి మహేశ్వరం నియోకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాని కోరారు.

తాండూరులో రూ. 2లక్షల38వేల నగదు పట్టివేత

తాండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరులో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. శుక్రవారం తాండూరు మండలం మిట్టబాస్పల్లికి చెందిన రాథోడ్‌శంకర్ నాయక్ కర్ణాటక రాష్ట్రం చందాపూర్ నుండి బైక్ నెం.టిఎస్07 ఎఫ్‌కే 6643పై కోట్‌బాస్పల్లి గ్రామానికి వస్తుండగా కొత్లాపూర్ చెక్‌పోస్టువద్ద పోలీసులు తనిఖీ చేయగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రూ. 2లక్షల38వేల నగదు ఉన్నట్లు గుర్తించి సీజ్ చేయడం జరిగిందని కరణ్‌కోట్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు.

బడా నేతల కనుసన్నల్లో యథేచ్ఛగా మట్టి రవాణా

- పర్మిషన్ తీసుకునేది గోరంతా.... అమ్ముకునేది కొండంత

- ఇష్టానుసారంగా తవ్వేస్తూ... దర్జాగా అమ్ముకుంటున్నారు

- అమ్యామ్యాలకు లొంగిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న వైనం

- షాద్‌నగర్‌లో విచ్చలవిడిగా కొనసాగుతున్న మట్టి అక్రమ రవాణా

టిప్పర్‌లోకి వేస్తున్న మట్టి..

ఇష్టానుసారంగా తోడేయడంతో లోతైనా గుంతలు ఏర్పాడిన వైనం...

షాద్‌నగర్, అక్టోబర్ 13, (ప్రభాతవార్త) :

ఒక పక్క మట్టిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న రైతన్నలు అథపాతాళానికి వెళ్తుంటే... మరో వక్క అదే మట్టిని అమ్ముకున్న నాయకులు, కంట్రాక్టర్లు కోటీశ్వరులైపోతున్నారు... రియల్ ఎస్టేట్ వ్యాపారం పుణ్యమా అంటూ షాద్‌నగర్ నియోజకవర్గంలో మట్టి తవ్వకాలు మరీ ఎక్కువైపోయాయి. ఎక్కడ చూసిన నియోజకవర్గంలో ఇదే తంతు కొనసాగుతుంది. ఇష్టానుసారంగా తవ్వేస్తారు... గప్‌చుప్‌గా అమ్మేస్తారు..

పరిమిషన్ తీసుకునేది గోరంతే... అమ్మేది మాత్రం కొండంత...

మట్టి అమ్ముకునే బడాబాబులు తమ తమ పలుకుబడిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులను చూపించి ఎంత వీలైతే అంతా మట్టిని అమ్మేస్తున్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు పరిమిషన్ తీసుకునేది గోరంతా అయితే... దానిని అడ్డుపెట్టుకొని సొంత పొలాలకు, రియల్ వెంచర్లకు విచ్చలవిడిగా కొట్టేసుకుంటున్నారు. మరీ కొంత మంది పేరుకు పెద్ద మనుషులగా చలామణీ అవుతూ... చేసేది మాత్రం అక్రమ దందాలు.. ప్రస్తుతం ఈ రకం మట్టి మాఫీయా పనులు షాద్‌నగర్ నియోజకవర్గంలోని చిల్కమర్రి గ్రామ శివారులో ఉన్న క్యారీ నుంచి కమ్మదనం రోడ్డు పనులకు మట్టిని తరలిస్తున్నారు. అయితే ఈ రోడ్డు పనులతో పాటు ఇతరులకు ఎదేచ్ఛగా అమ్మేస్తున్నారు. పరిమిషన్ తీసుకున్నది మాత్రం కొంతైతే... అడ్డదారిలో వెళుతుంది మాత్రం ఎంతో ఉంది. మరికొంత మంది డైరెక్టుగా సొంత ట్రాక్టర్లను పెట్టుకొని మరీ ఈ దందాను కొనసాగిస్తున్నారు. ఇక్కడ మరో విషయం ఏమిటంటే... బడాబాబులు తరలించేది ఒక ఎత్తు అయితే... వారి కింద పనిచేసే చోటమోట సూపర్‌వైజర్లు, సంబంధిత నాయకులు పై స్థాయి నాయకులకు తెలియకుండా మరింత అమ్మేస్తున్నారు...

ఇష్టానుసారంగా మట్టి రవాణా...

అందినకాడికి దున్నేయాలి... ఇష్టానుసారంగా అమ్మేయాలి అన్న విధంగా పెద్ద పెద్ద జేసీపీలు, ఇటాచీలతో గత 10, 15 రోజులుగా నిత్యం వందలాది టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు. షాద్‌నగర్ చుట్టు పక్కల ఎన్నో రియల్ వెంచర్లు, ఫామౌజ్‌లు, రిసార్టుల నిర్మాణాలకు కొన్ని ప్రాంతాల నుంచి మట్టిని తరలిస్తున్నారు. బడా నాయకుల కన్నుసన్నుల్లో ఈ రకం దందా మూడు పూలు ఆరు కాయలుగా దేద్దీపమానంగా కొనసాగిస్తున్నారు. విచ్చేల విడిగా కొనసాగుతున్న మట్టి తవ్వాకాలను సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఏవరైనా చెప్పిన మాకు ఏం తెలియదు అన్నట్లు వ్యవహరిస్తారు. వీరికి పెద్ద మొత్తంలో ముడుపులు వెళుతున్నట్లు స్థానికులు బహాటంగానే చర్చించుకుంటున్నారు.

క్యారీకి పరిమషన్ ఉన్నా...

షాద్‌నగర్ నియోజకవర్గంలోని చిల్కమర్రి వద్ద నిర్వహిస్తున్న క్వార్జ్ అండ్ ప్రెస్పేర్ క్యారీకి పరిమీషన్ ఉన్న అక్కడ మట్టిని తీయాల్సిన దానికన్న ఎక్కువే తీసేస్తున్నారని స్థానికులు, చుట్టుపక్కల రైతులు ఆరోపిస్తున్నారు. పరిమిషన్ ఉన్న క్వారీలో ప్రతి రోజు ఎంత మట్టిని తరలిస్తున్నారనే సమాచారం పక్కగా నమోదుచేయాల్సిన సంబంధిత క్యారీ సిబ్బంది అవేవి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వేబిల్లు అంటూ లేకుండా ఎవరికీ వారు ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారు. దీనికి తోడు నిత్యం వందలా టిప్పర్లు సమీప గ్రామాల్లో తీరుగుతుండటంతో దుమ్ముదూళీతో గ్రామస్థులు సతమతమవుతున్నారు. ఈ విషయమైన స్థానిక జర్నలిస్టులు వెళ్లి చూడగా కమ్మదనం రహదారికి మట్టిని తరలిస్తున్నామని చెప్పి తీరా సొంత పనులకు సహితం కొంత మంది మట్టిని తరలించుకుపోతున్నారు.

పట్టించుకోవాల్సిన వారేరీ...

మైనింగ్‌కు సంబంధించిన అధికారులు షాద్‌నగర్‌లో ఇప్పటి వరకు అక్రమ మట్టి తవ్వకాలను పట్టించుకున్న పాపానపోలేదని విశ్వసనీయ సమాచారం. కొంతమంది నాయకులతో కుమ్మకై వారి అక్రమ మట్టి రవాణాకు తమ వంతు సహాయసహకారాలు పుష్కలంగా అందిస్తున్నారని చాలా మంది ప్రజలు, రైతులు బహాటంగానే విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారుల పై ఉన్న ఈ అపవాదు తొలగిపోవాలంటే అక్రమంగా కొనసాగిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే అరికట్టాల్సిన అవసరం ఎంతైన ఉంది... మరీ ఇకనైనా అధికారులు స్పందిస్తారో... లేదో... వేచి చూద్దాం...

18న గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో సిఎం కెసిఆర్ బహిరంగ సభ

-మేడ్చల్ నియోజకవర్గం నుంచి 60వేల మంది పాల్గొనేందుకు ఏర్పాట్లు : మంత్రి మల్లారెడ్డి
-శామీర్‌పేట,మూడుచింతలపల్లి మండలాల బిఆర్ఎస్ నాయకుల సమావేశం

అలియాబాద్ చౌరస్తా వద్ద గల సిఎంఆర్ హాల్‌లో రెండు మండలాల బిఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకుల దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 13, ప్రభాతవార్త

మేడ్చల్ నియోకవర్గం గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ పరిధిలో ఈ నెల 18వ తేదీన సాయంత్రం 4గంటలకు సిఎం కెసిఆర్ బహిరంగ సభ జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల సిఎంఆర్ కన్వెన్షనన హాల్‌లో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ అధ్యక్షతన శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల బిఆర్ఎస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోనే అతి పెద్ద నియోజకవర్గం మేడ్చల్ అని అన్నారు. 18న సిఎం కెసిఆర్ మేడ్చల్‌కు విచ్చేస్తున్నందున చరిత్రలో ఎన్నడు లేని విధంగ మేడ్చల్ నియోజకవర్గంలో 60వేల మందితో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సిఎం కెసిఆర్ బహిరంగసభ ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాల్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు తరలిరావటం జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో తెలంగాణ వచ్చిన తరువాతనే అభివృద్ధి జరిగిందని, గతంలో అప్పటి మంత్రి దేవేందర్‌గౌడ్ హాయాంలోనే రోడ్లు,పలు అభివృద్ధి జరిగినట్లు ఆ తరువాత తెలంగాణ వచ్చిన తరువాతనే జరిగిందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గత నాలుగు నెలల నుంచి గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం, ఆలయాల నిర్మాణాలు,మరమ్మతు పనులు తాను స్వంత నిధులతో నిర్మించటం జరిగిందన్నారు. మూడుచింతలపల్లి మండలంలో ఐదు గ్రామాలను సిఎం కెసిఆర్ దత్తత తీసుకుని 69కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని అన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినా సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కులరాజకీయాలు చేస్తుందని, నేను ఎలాంటి తప్పు చేయలేదని, ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు, నాయకులను చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిపి వి.హరికమురళీగౌడ్, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, వైస్‌ఎంపిపి సుజాత,జడ్పీ కోఆప్షన్ సభ్యులు జహీర్, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,పలువురు మండల, గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్‌కు యువజన కాంగ్రెస్ దూరం

-కసిరెడ్డితో సీనియర్స్ -సుంకిరెడ్డితో జూనియర్స్
-కాంగ్రెస్‌లో సయోధ్య కుదిరేనా-కాంగ్రెస్ సమావేశానికి యువజన కాంగ్రెస్ గైర్హాజర్

మాడ్గుల, అక్టోబర్13,ప్రభాతవార్త:- పెద్దల మాట పెరుగు అన్నమూట పెద్దల వ్యవహారశైలి నడివడికను అనుసరిస్తు పిల్లలు పెద్దల ఆశాయలను కొనసాగించేందుకు కృషి చేస్తుంటారు.కాని కల్వకుర్తి కాంగ్రెస్‌లో మాత్రం పెద్దల మాటను యువజన కాంగ్రెస్ నాయకులు పెడచెవిన పెడుతున్నారు.యువజన కాంగ్రెస్ నాయకులు తమ ఇష్టానుసారంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిచడం శోచనియంగా మారింది.కాంగ్రెస్ పార్టీ అడుగుజాడలను అనుసరిస్తూనే యువజన,కాంగ్రెస్‌లకు లక్ష్యం సాదించి కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయవచ్చని విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గలుగా విడిపోయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే,ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చంద్‌రెడ్డి,ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మహబుబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డి వర్గలు ఒక్క పక్క ఐక్యత ఫొండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రూపులుగా విడిపోయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అయితే సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి నాయకులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్,సూదిని రాంరెడ్డి, నర్సింహా మాడ్గుల జడ్పీటీసీ గౌరవరం ప్రభాకర్‌రెడ్డి,మాడ్గుల మండల పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి వివిద మండలాల అధ్యక్షులు సినియర్ నాయకులు కసిరెడ్డి నాయకత్వన్ని బలపరుస్తున్నారు.అయితే నియోజక వర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్,కల్వకుర్తి అధ్యక్షులు బాలు,అమన్‌గల్లు రాజశేకర్,మాడ్గుల అధ్యక్షులు దళపతి,కడ్తాల్ కార్వనిర్వహ అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బలపరుస్తు మద్దతు తెలుపుతున్నారు.ఇలా ఆయితే కాంగ్రెస్ పార్టీ రెండు వర్గలుగా చిలిపోవడంతో కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు సులభం అనుకుంటే కావలని మరోక్క పార్టీని గెలుపుకు అజ్యం పోసినట్లు అవుతుందని విశ్లేషిస్తున్నారు.ఇరు వర్గల మధ్య పెరుగుతున్న దూరని కాంగ్రెస్ అదిష్టానం కలగజేసుకుని సమస్యను కొలికి తీసుకురాకుంటే కల్వకుర్తి గడ్డపై మరోక్క జెండ ఎగరడం కాయంగా కనిపిస్తుంది.

రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి

వికారాబాద్,అక్టోబర్ 13, ప్రభాతవార్త:

ఈ నెల 16న వికారాబాద్‌లో జరిగే టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని చిగుర్లపల్లి మైదానంలో సభా ప్రాంగణాన్ని పరిశీలించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వికారాబాద్ నియోజకవర్గంతో పాటు, రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్.కొండల్‌రెడ్డి, ధారూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్తహర్ షరీఫ్ కాంగ్రెస్‌లో చేరుతారని తెలిపారు. కొత్త, పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్‌లో చేరే వారిని గుండెల్లో పెట్టి చూసుకుంటామని అన్నారు. కాంగ్రెస్‌లో చేరనున్న జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్.కొండల్‌రెడ్డి మాట్లాడుతూ, పదవులు ఆశించి కాదు..ఎమ్మెల్యే ఆనంద్‌ను ఓడగొట్టేందుకు కాంగ్రెస్‌లో చేరుతున్నామని స్పష్టం చేశారు. ఐదేళ్ళుగా ఎమ్మెల్యే ఆనంద్‌తో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, గత ఎన్నికల్లో మర్పల్లి మండలం నుంచి 3 వేల మెజార్టీ ఓట్లు ఎమ్మెల్యే ఆనంద్‌కు వచ్చేలే కృషి చేశామని, త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 5 వేల మెజార్టీ ఓట్లు ప్రసాద్‌కుమార్‌కు వచ్చేలా తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే ఆనంద్‌కు నియోజకవర్గం మొత్తం వ్యతిరేకంగా ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్‌కుమార్ 20 వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, పూడూరు పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, నాయకులు రాంచెంద్రారెడ్డి, చాపల శ్రీనివాస్, జాఫర్, పెండ్యాల అనంతయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

-ర్యాలీలు,బహిరంగ సభలకు అనుమతి సువిధ యాప్
-ఎన్నికల ఫిర్యాదులపై సి-విజిల్ యాప్‌ను ఉపయోగించాలి
-పోలీసు అధికారుల సమావేశంలో కలెక్టర్,ఎస్పీ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్కరు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌ను తప్పని సరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి(ఐపీఎస్)లు పేర్కొన్నారు.తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా శుక్రవారం జిల్లా కేంద్రంలో పోలీసు అధికారులతో నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో వారరు మాట్లాడారు.జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌ను తప్పని సరిగా అమలు చేయాలని,ర్యాలీలు,బహిరంగ సభలకు కచ్చితంగా అనుమతి తీసుకోవాలని సూచించారు.అనుమతుల కోసం సువిధ య్యాప్‌ను ఉపయోగించాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల సంభందిత ఏదైనా ఫిర్యాదు కొరకు సి-విజిల్ యాప్‌ను ఉపయోగించాలన్నారు.ఇట్టి యాప్‌లో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించాలని,సి-విజిల్,సువిధ యాప్‌ల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.అలాగే పోస్టర్‌లు,బ్యానర్‌లకు సంబందించిన విషయంలో ఎంసీసీ యొక్క నియమాలుకచ్చితంగా పాటించాలని,అక్రమంగా డబ్బులు,మద్యంపైన ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తు నిఘా ఏర్పాటు చేసి ఏదైనా సమస్యలు ఉంటే ముందుగానే తెలుసుకోవాలని,ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో,నిబద్ధతతో పని చేయాలని చెప్పారు.చెక్‌పోస్టుల దగ్గర సీసీటీవీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతు పోలీసు అధికారులు తమ తమ పోలీస్‌స్టేషన్‌ల పరిధిల్లోని గ్రామాలపై నిఘా పెట్టాలని,ఎన్నికలకు ఎక్కడా ఎలాంటి అవాంతరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే పోలీసు అధికారులు ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని,ఏఏ పోలీస్‌స్టేషన్‌లలో ఎన్ని పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి, ఎన్ని పోలింగ్ లోకేషన్‌లు ఉన్నాయి,ఎన్ని రూట్‌లు ఉన్నాయో రూట్ ఇంచార్జ్‌లు మొదలగు సమాచారం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి,డీటిసి అదనపు ఎస్పీ మురళీధర్,పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,వికారాబాద్ డీఎస్పీ నర్సిములు,తాండూర్ డీఎస్పీ శేఖర్‌గౌడ్,డిటిసి డిఎస్పీ విజయ్‌కుమార్,జిల్లా వర్టికల్ డిఎస్పీ జానయ్యలతో జిల్లా పరిధిలోని సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై ఎస్పీ సమీక్షా ః

జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసులు,పెండింగ్ కేసుల జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబందించి ఎన్‌బిడబ్ల్యుఎస్‌పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని,జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని,జిల్లాలో కార్డెన్ సర్చ్ కార్యక్రమాలు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిధిలోని డీఎస్పీలు,సీఐలు,ఎస్సైలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో రాజీ కుదిర్చిన కెటిఆర్

మంత్రులతో సమావేశం అయిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు ఎంపీపీ రవీందర్‌యాదవ్

షాద్‌నగర్, అక్టోంబర్ 13, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ ఎమ్మెల్యే టికెట్‌పై కొండత ఆశతో ఎదురుచూసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి త

లాస్యనందితను అధిక మెజారిటీతో గెలిపించాలి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లాస్యనందిత ఇతర నేతలు

కంటోన్మెంట్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ప్రకటించిన సందర్భంగా శుక్రవారం బోర్డు మాజీ సభ్యులతో కలిసి లాస్యనందిత మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్‌పల్లి లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న ఎంతో కృషి చేశారని చెప్పారు. నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందించారని అన్నారు. తాజాగా ఆయన కుమార్తే లాస్యనందితను అత్యంత మెజారిటీ గెలిపించడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యాక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, అనితా ప్రభాకర్, నళినికిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ, శ్యాంకుమార్, లోకనాథం, ఆకుల హరికృష్ణ, టీఎన్ శ్రీనివాస్, సంతోష్‌యాదవ్, నివేదిత తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న దేవాలయ వ్యవస్థాపకులు, దేవాలయ ఈవో తదితరులు

ధర్నాచౌక్, అక్టోబర్ 13, ప్రభాతవార్త: లోయర్ ట్యాంక్‌బండ్ పై నున్న కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో ఈనెల 15 నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త, ఛైర్మన్ జి.గౌతమ్ కుమార్ పటేల్ తెలిపారు. శుక్రవారం ఆయన దేవాలయ ఈవో వి.ఎన్.వి. సత్యనారాయణ, ప్రధాన అర్చకులు సాత్విక్‌శర్మలతో కలసి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కట్టమైసమ్మ అమ్మవారు ఎంతో మహిమ కలిగినదని, అమ్మవారికి ప్రతి సంవత్సరం విశేషంగా జరిగే ఉత్సవాలలో ఒక్కటైన దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15 న ప్రారంభమయ్యే ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 23వ తేదీతో ముగుస్తాయని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి ప్రతి నిత్యం పంచామృత అభిషేకంతో ప్రారంభం అయి, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చనలు, అన్న ప్రసాద వితరణ, ద్వారబందనము తదితర కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అర్చకులు రాజేష్‌శర్మ, ఆలయ సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు.

ఖైరతాబాద్‌లో కాంగ్రెస్‌దే విజయం

నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే రూబీ మనోహర్

రూబీ మనోహర్‌తో మాట్లాడుతున్న డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : ఖైరతాబాద్ కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే ఖైరతాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ విజయం సాధించడం తథ్యమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, తమిళనాడు ఎమ్మెల్యే రూబీ మనోహర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సింగిరెడ్డి రోహిన్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ బ్లాక్, డివిజన్ అధ్యక్షులు రూబీ మనోహర్‌ను గాంధీభవన్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రూబీ మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కుటుంబ అవినీతి పాలన పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, అధిష్టానం ఇచ్చిన 6 సూత్రాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డితో పాటు జూబ్లీహిల్స్, సోమాజీగూడ, బంజారాహిల్స్, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్‌ల అధ్యక్షులు కాటూరి రమేష్, కె.నరేష్, జి.రాజు, కె.వెంకట్, నయీమ్ ఏబ్లాక్ అధ్యక్షులు సుఖదేవ్ తదితరులు రూబీ మనోహర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలు వచ్చే ఎన్నికల్లో తిప్పికొడతారు

బిజెపి భరోసా పాదయాత్రలో మాధవరం కాంతారావు



పాదయాత్రలో భాగంగా స్థానికులతో మాధవరం కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 13, ప్రభాతవార్త : మరోసారి మోదీ సర్కార్ ఈ సారి తెలంగాణలో బిజెపి సర్కార్ అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కెసిఆర్ పాలనా వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ శుక్రవారం కెపిహెచ్‌బి కాలనీ 9వ ఫేస్‌లో బిజెపి భరోసా పాదయాత్రలో కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని వర్షాకాలంలో ప్రధాన రోడ్లపై నీరు నిలువ ఉండడం రాకపోకలకు ఆటంకం కలుగుతుందన్నారు. డ్రైనేజీ, సానిటరీ శాఖలు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఓవైపు ప్రజలు కనీస మౌలిక సదుపాయాలు లేక అవస్థలు పడుతుంటే, కూకట్‌పల్లి శాసనసభ్యులు కబ్జాలు, సెటిల్మెంట్ పనుల్లో తన పనితనం చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరారావు, బిజెపి నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, ఎస్.ప్రీతంరెడ్డి, జిల్లా సెక్రటరీ సుగుణచౌదరి, డివిజన్ అధ్యక్షులు గంధం రాజు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా మోర్చా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ కుటుంబానికి అండగా ఉంటాం: బిల్డర్ ప్రవీణ్

దత్తాత్రేయ కుమార్తెకు ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి సీనియర్ నాయకుడు బిల్డర్ ప్రవీణ్

హైదరాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త : సీనియర్ జర్నలిస్టు దత్తాత్రేయ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బిల్డర్ ప్రవీణ్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు దత్తాత్రేయ చిన్న కుమార్తె హరిణి రష్యాలో మెడిసిన్ విద్యాభ్యసం పూర్తి చేయడానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలోని టిడిపి కార్యాలయంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిల్డర్ ప్రవీణ్ మాట్లాడుతూ దత్తాత్రేయతో తనకు మంచి పరిచయం ఉందన్నారు. నిరంతరం వార్తల సేకరణలో ఆయన ముందుంటూ క్రమశిక్షణతో పనిచేసేవారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ కుమార్తెను ఆశీర్వదిస్తూ కష్టపడి చదివి ఉత్తమ వైద్యురాలుగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందాలని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల కొనసాగింపు నిరంతర ప్రక్రియ

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి విజయ దుందుభి మోగించడం తథ్యమని ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. శుక్రవారం ఫిల్మ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బూత్, డివిజన్‌ల కార్యకర్తల సమావేశంలో దానం నాగేందర్ మాట్లాడారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని, ఇది నిరంతర కార్యక్రమమని, ఎవరు నిరాశపడవద్దని కార్యకర్తలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సలహాలు, సూచనలను అడిగి తెలుసుకుని, పలు సందేహాలకు ఎమ్మెల్యే దానం నాగేందర్ సమాధానం ఇచ్చారు. షాదిముబారక్ లాంటి సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందని ఎమ్మెల్యే దానం గుర్తు చేశారు.

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

ఖైరతాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త: ఖైరతాబాద్‌లోని బస్తీల, కాలనీలలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుకునేందుకు ఇటు పెద్దలు, పలు సేవా సంస్థల, అసోసియేషన్ల వారు మరోవైపు స్థానిక దేవాలయాలు అంతా సిద్ధదం అయ్యాయి. అమ్మవార్ల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు పెద్లు సిద్ధం చేశారు. ఎక్కడ చూసినా దుర్గామాత విగ్రహాలు ఏర్పాటుకు స్థానికంగా యువకులు సిద్ధమవుతున్నారు. రెండు అడుగుల నుంచి ఐదడుగుల వరకు విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం పూజలతో రోజుకో అలంకారంతో అమ్మవార్లను అలంకరణ నిర్వహించడం జరుగుతుందని అర్చకులు పేర్కొన్నారు. రోజుకో అవతారంతో అమ్మవార్లను అలంకరించనున్న నేపథ్యంలో భక్తుల సంఖ్య బారులు తీరనుంది.

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా ఓరుగంటి వెంకటేశ్వర్లు

వెంటేశ్వర్లుకు నియామకపత్రం ఇస్తున్న మహేష్‌యాదవ్

హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా యాదవులు, ఓబిసిల సంక్షేమం కోసం కృషి చేస్తున్న అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఓరుగంటి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభ జాతీయ అధ్యక్షులు మహేష్‌యాదవ్ వెంకటేశ్వర్లకు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా మహేష్‌యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మహాసభ కార్యవర్గ నిర్మాణం చేసుకుందని తెలిపారు. అధ్యక్షు డిగా వెంకటేశ్వర్లుతోపాటు మహిళా ప్రధాన కార్యదర్శిగా కరాటే కళ్యాణి, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ గా మేడిపల్లి రఘునాథ్ యాదవ్, న్యాయ సలహాదారులుగా నాగుల శ్రీనివాస్ యాదవ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అన్నా రాంచంద్రయాదవ్, వెంగల్‌రావు యాదవ్, నరేందర్ యాదవ్, కుమార్ చౌదరి యాదవ్ పాల్గొన్నారు.

సంస్కృతి అద్దంపట్టే విధంగా బతుకమ్మ

వివేకానంద్‌నగర్‌లో శ్రీసాయి చైతన్య పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త : తెలంగాణ సాంస్కృతి అద్దంపట్టే విధంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవటం జరుగుతుందని శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ ఎమ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వివేకానంద్‌నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పాఠశాలలోని విద్యార్థినిలు, ఉపాధ్యాయులు తెలంగాణ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

అందరు కలిసికట్టుగా గెలుగే లక్ష్యంగా పనిచేయాలి: రావుల శ్రీధర్‌రెడ్డి

ఉప్పల్ నియోజక వర్గం ఎలక్షన్ ఇంచార్జి రావు శ్రీధర్‌రెడ్డిని సన్మానిస్తున్న అభ్యర్థి బిఎల్ఆర్

నాచారం, అక్టోబర్ 13 ప్రభాతవార్త: నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకుడు బిఎల్ఆర్ గెలుపు కోసం అందరు కలిసికట్టుగా గెలుగే లక్ష్యంగా పనిచేయాలని ఉప్పల్ నియోజక వర్గం ఎలక్షన్ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమం, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నాచారంలోని ఉప్పల్ నియోజక వర్గం పార్టీ కార్యాలయంలో ఇంచార్జిగా వచ్చిన రావుల శ్రీధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి బిఎల్ఆర్ ఆయనను శాలువాకప్పి సత్కరించారు. అనంతరం రావుల మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. నియోజక వర్గంలోని డివిజన్ల నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండాలని అభ్యర్థి చేసిన సేవలను ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పది డివిజన్ల నాయకులు ఆయనను పరిచయం చేసుకొని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

15నుంచి 24వరకు దాండియా ఉత్సవాలు

హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త: దసరా పండుగ నేపథ్యంలో ఈనెల 15నుంచి 24వరకు నగరంలోని గచ్చిబౌలి ఫ్లిప్‌సైడ్ అడ్వెంచర్ పార్క్‌లో 10రోజులపాటు దాండియా నైట్స్ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు శుక్రవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో నటి సెచల్ మాండవియా, హైదరాబాద్ మోడల్స్ వ్యవస్థాపకులు వంశీపల్లె, నటినవీన, ఏ1కాస్టింగ్‌హౌజ్ వ్యవస్థాపకులు మధు, డిజేబ్లాక్, డిజె డైంటీ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ విశిష్టతను తెలుపుతూ పదిరోజులపాటు వేడుకల ను ఘ నంగా నిర్వహిస్తామన్నారు. డిజేసంగీతంతో రంగురంగుల దాండియా నృత్యాలు,లైవ్ మ్యూజిక్, విభిన్న రుచుల ఆహారం, ప్రముఖుల సందర్శనలు ఉంటాయన్నారు. దీనికి పిల్లలు,పెద్దలందరూ హాజరై పాల్గొనవచ్చునని తెలిపారు.

కెసిఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని, మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

పార్టీ ఎవరికీ టికెట్ ఇస్తే వారిని గెలిపించాలి

మునిరత్నం నాయుడు

పెద్దమ్మ ఆలయంలో పార్టీ శ్రేణులతో ప్రమాణం చేయిస్తున్న మునిరత్నం నాయుడు

మూసాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త : ఎవరికీ టికెట్ ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది, టికెట్ ఇచ్చిన వారిని గెలిపించే బాధ్యత పార్టీ నాయకుల అందరిపై ఉందని, వ్యక్తిగత అభిప్రాయాలు, కోరికలను పక్కనపెట్టి, అధిష్టానం ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని మునిరత్నం నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఆశావాదులతో బిజెపి తరపున శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీగా పనిచేస్తున్న కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు వినూత్నంగా దేవాలయంలో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ ప్రమాణం ముఖ్య ఉద్దేశ్యం ఎవరికైనా బిజెపి టికెట్ రాని పక్షంలో పార్టీ మారకుండ, పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయకుండా ఒక వినూత్న ఆలోచన చేసినట్లు కనిపి స్తుంది. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఆశావాదులు అందరూ కలిసి పనిచేయాలని, టికెట్ ఎవరికి వచ్చిన ఎవరు పార్టీని వీడకుండా అందరూ కలిసికట్టుగా ఉండి భారతీయ జనతా పార్టీకి పని చేయాలని జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడిలో ప్రమా ణం చేయిచండం జరిగింది. ప్రమాణం చేసిన అభ్యర్థులు ఎవరూ పార్టీ మారకుండా ఉంటారని బిజెపి అభిమానులు ఆశిస్తున్నారు. ఒకసారి వారు చేసిన ప్రమాణాన్ని పరిశీలిస్తే.. నేను బిజెపి తరపున శేరిలిం గంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ పడుతున్నాను. ఈ ప్రమాణం చేసిన బిజెపి నాయకులు డాక్టర్ కొరదాల నరేష్‌తో పాటు గజ్జల యోగానంద్, రవి కుమార్ యాదవ్, ముప్వ సత్యనారాయణ, ప్రభాకర్ యాదవ్, రవీంద్ర రావు, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రామాయణ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

రామాయణ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేస్తున్న గోవింద్‌రాథి,సోసైటి ప్రతినిధులు

బేగంబజార్, అక్టోబర్ 13 ప్రభాతవార్త: ప్రభాత వార్త: దేవిశరన్నవరాత్రి ఉత్సవాల ను పురస్కరిం చుకుని ప్రతియేటా మాదిరిగానే ఈ యేడు కూడా రామాయణ 51వ మేళాను నిర్వహిస్తున్నట్లు మేళా చైర్మన్ గొవింద్‌రాథి,ఎకానమిక్ కమిటి కార్యదర్శి జి.వి.రంగారెడ్డిలు తెలిపారు. అక్టోబర్ 15వ తేదిన ప్రారంభమై అక్టోబర్ 24వ తేదిన ముగిస్తాయన్నారు. ఉత్సవాలను రాజస్థాన్ ప్రగతి సమాజ్,ఎగ్జిబిషన్‌సోసైటి సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అక్టోబర్ 15వ తేదిన మట్టస్థాపన,కవిసమేళ్ళనంతో కార్యక్రమం ప్రారంభమవుతుందనా న్నరు. 18వ తేదినుంచి 22వ తేది వరకు ఎకానమిక్ కమిటి ఆధ్వర్యంలో దాండియా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 24వ తేదిన సమ్మిపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు,శ్రీరామచంద్రమూర్తి రాజ్యభిషేకం,అనంతరం రావణ దహనం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన వలసిందిగా కోరారు.ఈ సమావేశంలో రామాయణ్‌మేళా అధ్యక్షులు కమల్ నారాయణ అగర్వాల్, గిరిదార్‌డాగా ఎకానమిక్ కమిటి అధ్యక్షులు డాక్టర్ గంగాధర్‌రావు,ఎగ్జిబిషన్ సోసైటి కార్యదర్శి బి.హన్‌మంత్‌రావు,ఉపాధ్యక్షులు సత్యదేవ్,కన్వీనర్లు వినయ్‌కుమార్,మనోజ్‌జైస్వాల్, సుమిత్‌రాథి,డాక్టర్ వంశీతిలక్, అదిత్యమార్గం,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

'తెలంగాణ వైద్యుల పోరం' ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలి

సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

సైఫాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌కు జరుగుతున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పల్లం ప్రవీణ్ ఆధ్వర్యంలో పోటి పడుతున్న 'తెలంగాణ రాష్ట్ర వైద్యుల ఫోరం' ప్యానల్ ద్వారా పోటి చేస్తున్న డాక్టర్లను గెలిపించాలని వైద్యుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లం ప్రవీణ్, డాక్టర్ చీమా శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ఈ ప్యానల్‌లో డాక్టర్ లింగంగౌడ్, డాక్టర్ చీమా శ్రీనివాస్, డాక్టర్ ఐలయ్యాదవ్, డాక్టర్ సిఆర్‌కె ప్రసాద్, డాక్టర్ ఆవుల మురళీధర్, డాక్టర్ పి.వి.సత్యనారాయణ, డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఉమాకాంత్ గౌడ్, డాక్టర్ చీకోటి సంతోష్, డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ వసంత పోటి చేస్తున్నారని, మొత్తం 49 వేల మంది వైద్యులు ఓటర్లుగా ఉన్నారని, వీరంతా తమ ప్యానల్‌లోని డాక్టర్లకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాము విజయం సాధిస్తే ఆరోగ్య తెలంగాణ కోసం కృషి చేస్తామని, అధునిక వసతులతో నూతన మెడికల్ కౌన్సిల్ భవనాన్ని నిర్మిస్తామని, నకిలీ వైద్యుల వ్యవస్థ లేకుండా అరికడతామని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి సేవలు అందిస్తామన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

బిజెపి, బిఆర్ఎస్, టిడిపి నేతలు

మాట్లాడుతున్న బిజెపి, టిడిపి, బిఆర్ఎస్ నేతలు

చిక్కడపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాజకీయ కక్షలో భాగంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమంగా ఇరికించి అరెస్టు చేసిజైలుకు పంపి బెయిల్ రాకుండా న్యాయవ్యవస్థను ప్రభావితం చేసే విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని బిజెపి,టిడిపి, బిఆర్ఎస్ నేతలు డిమాండ్‌చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చ గీతాసెల్ కన్వీనర్ బంటారం యాదగిరిగౌడ్, బిజెపి సీనియర్ నేత నైషధం సత్యనారాయణమూర్తి, జి.జయేందర్‌బాబు, బిఆర్ఎస్ నగర నాయకులు వై.రంజన్‌నాయుడు, అనీల్‌కుమార్, టిడిపి నేత భవానీ శ్రీనివాస్ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి ఎపిలో రోజురోజుకు పెరుగుతున్నప్రజాధరణ చూసి ఓర్వలేకనే స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎపి ప్రభుత్వం అక్రమ కేసును బనాయించి అరెస్టు చేశాని, బాబు అరెస్టును తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారని పేర్కొన్నారు. జగన్ తన పైశాచిక ఆనందం కోసం బాబును జైలులో పెట్టారని ఆరోపించారు. ఇదే కాకుండా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కూడా అరెస్టు చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు.

కుత్బుల్లాపూర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కాలనీ వాసులతో మాట్లాడుతున్న శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 13, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు కుత్బుల్లాపూర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులతో గురువారం రాత్రి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమావేశమయ్యారు. శ్రీనివాస్‌నగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకవచ్చినటువంటి పథకాలను వివరిస్త రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రాబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్‌లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. 9ఏళ్ళుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభివృద్ధికి అడ్డంగా మారి, కుత్బుల్లాపూర్‌ని కబ్జాలపూర్‌గా మార్చాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు అలివేలు, విజయలక్ష్మీ, సురేందర్, రవీందర్, శేకర్, లక్ష్మీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఉజ్జయినీ మహాకాళీ దేవీ శరన్నవ రాత్రులను ఘనంగా నిర్వహిస్తాం

ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి

బేగంపేట అక్టోబరు 13,ప్రభాతవార్త : సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో దేవీ శరన్నవ రాత్రులు అ

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

-పోలీసుల పాదయాత్రలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్

నందిగామలో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

నందిగామ అక్టోబర్13,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దృష్ట్యా ఎన్నికలు పూర్తయ్యే వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల ప్రకారం అన్ని రాజకీయ పార్టీలకు చెందినవారు.ప్రజలు తప్పనిసరిగ్గా ఎన్నికల నిబంధనలు పాటించాలని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సురేష్ సూచించారు.గురువారం రాత్రి నందిగామ మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామ పురవీధుల్లో శాంతియుత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల నిబంధన నియమావళిని పాటించని వారు ఎంతటి వారైనా ఉపెక్షించే ప్రస్తకే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలక్రిష్ణ,ఎస్ఐలు గోపాల్,కృష్ణ కుమార్,కానిస్టేబుళ్లు శ్రీకాంత్,శ్రీశైలం,నాగేశ్వర్,పోలీసు సిబ్బంది,తదితరులు ఉన్నారు.

బంగారు భవిష్యత్తు కోసం యువత మేలుకోవాలి

-గుజ్జుల మహేష్ సూచన

తలకొండపల్లి అక్టోబర్13,ప్రభాతవార్త : యువత మేలుకోని బంగారు భవిష్యత్తు కోసం రాజకీయాల్లోకి రావాలని గుజల్జ మహేష్ యుతకు పిలుపునిచ్చారు.శుక్రవారం మహేష్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ....రాజకీయ పార్టీలు యువతకు ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించకుండా మోసం చేస్తున్నాయని కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు యువత భారం కాకుండా యువతను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధి చెపాలన్నారు.బంగారు భవిష్యత్తు కోసం యువత రాజకీయాలకి వచ్చి మార్పు కోసం ముందుకుపోవాలని ఈ ఎలక్షన్‌లో ఓటు అనే ఆయుధంతో మంచి నాయకుని ఎన్నుకొని మన జీవితాలను మార్చుకుందామని పిలుపునిచ్చారు.

స్థానికేతరులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు దురదృష్టకరం

శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి అల్లి దేవేందర్

శంకర్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త: స్థానిక పేదలకు కాదని స్థానికేతరులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు చేయడం దురదృష్టకరమని సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి అల్లి దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ శంకర్‌పల్లి పట్టణ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించకుండా నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. శంకర్‌పల్లి పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను స్థానికులకు కాకుండా స్థానికేతరులకు కేటాయించడం వల్ల త్వరలో జరిగే ఎన్నికల్లో ఓట్లు కూడా స్థానికేతరులనే అడగాలని ఎద్దేవా చేశారు. స్థానికులకు ఇండ్లు ఇవ్వాలని కనీసం సోయలేకుండా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. స్థానికులకు కేటాయించకపోతే ఎన్నికలు అయిన వెంటనే వెయ్యి మందితో శంకర్‌పల్లి పట్టణంలో గుడిసెలు వేయడానికి సిపిఎం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నర్సింలు, గౌసియా, జయ, నర్శీన్, రాజేష్, సురేష్, జ్యోతి, భవాని, సమరీన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

శ్రీచైతన్య పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థినీలు

షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతికైన బతుకమ్మ పండుగను షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ శ్రీచైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా శుక్రవారం జరుపుకున్నారు. విద్యార్థినీలు రంగు రంగు పువ్వులతో తీరొక్క బతుకమ్మలను పేర్చుకుని పాఠశాలకు వచ్చారు. అనంతరం పాటలు పాడుకుంటూ ఆటలు ఆడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిద్దాపురం ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీరాములు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం చెక్కులు అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న మద్దెల శశికళ

యాచారం, అక్టోబర్ 13 ప్రభాతవార్త యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన ఊదరి బాలయ్య అనారోగ్యంతో గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ శుక్రవారం భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు నగదును అందజేశారు. అదే విధంగా పోలమోని నర్సమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆమె పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఏయూలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపికలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీస్థాయి ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపు ఎంపికలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ ప్రాంతీయ డైరక్టర్ ఎం.రామకృష్ణ, టిఎస్ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ అధికారి గీత, ఆర్‌డి సిబ్బంది సంజయ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ మహిళా వాలీంటర్లకు ఎంపికలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు పోటీలు నిర్వహించి అర్హులైన వాలీంటర్లను ఎంపిక చేశారు. వర్సిటీ సీఈఓ నీలిమ, డీన్ విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సెల్ సమన్వయకర్త సి.మల్లేశలు ఎంపికల్లో పాల్గొని మహిళా వాలీంటర్లను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారులు పి.నవీన్, కిరణ్‌కుమార్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలకులు రామకృష్ణ, అధికారి గీత

ఎన్నికల అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కల్గివుండాలి

-జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబర్ 13 ప్రభాతవార్త : శాసనసభ సాదారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరి అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్,భూపాల్‌రెడ్డి,డీఆర్ఓ సంగీతలతో కలిసి నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్ధవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన పనులు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని సెషన్లకు సంబందించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు ఇవిఎంల నిర్వహణ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందిని గుర్తించి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విదులు కేటాయించిన నోడల్ అధికారులు విదుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నోడల్ అదికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ క్షేత్రస్థాయి నుంచి పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ దిలీప్‌కుమార్, పిడి డీఆర్‌డిఏ ప్రభాకర్, సిపిఓ సౌమ్య, డిసిసిఓ దాత్రిదేవి, పరిశ్రమల శాఖ అదికారి రాజేశ్వర్‌రెడ్డి, విద్యాశాఖ అదికారి సుసిందర్‌రావు, సివిల్ సప్లయ్ అదికారి మనోహర్ రాథోడ్, సంబందిత అదికారులు, పోలీసులు అదికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరి

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే మైనంపల్లి

-మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో

-శామీర్‌పేటలో కాంగ్రెస్ ఆత్మీయ భరోసా సభ

-కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకవెళ్తాం

శామీర్‌పేటలో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఆత్మీ భరోసా సభలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, కాంగ్రెస్ నేతలు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, తోటకూర వజ్రేశ్‌యాదవ్, నక్క ప్రభాకర్‌గౌడ్, జి.వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, పలువురు నాయకులు

శామీర్‌పేట, అక్టోబరు 13,ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో రానున్నది ఇక కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మేడ్చల్, మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పటం ఖాయమని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను గడప,గడపకు ప్రజల్లోకి తీసుకవెళ్లాలని కాంగ్రెస్ నాయకులకు ఆయన సూచించారు. శుక్రవారం శామీర్‌పేటలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఆత్మీయ భరోసా సభ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు మేడ్చల్ నియోజకవర్గంలోని ఎ బ్లాక్, బి బ్లాక్‌లో వివిధ మండలాలు, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పోరేషన్ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరి ఆత్మీయ కాంగ్రెస్ భరోసా సభను ఏర్పాటు చేసిన నక్క ప్రభాకర్‌గౌడ్‌ను పలువురు పార్టీ నాయకులు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఆత్మీయ భరోసా ఇవ్వటానికి సభను ఏర్పాటు చేసినందుకు నక్క ప్రభాకర్‌గౌడ్‌కు పార్టీ శ్రేణులు దన్యవాదాలు తెలియజేశారు. ఈ సభకు విచ్చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుకు పలువురు కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఘనంగ స్వాగతం పలికారు. దీనిలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, ఉమ్మడి రాష్ట్ర పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్య యాదవ్), మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు జిల్లా నాయకులు, మండలాల,మున్సిపాల్టీల పార్టీ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేస్తూ బూటకపు సంక్షేమ పథకాలను తీసుకవస్తూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. మైనార్టీ బంధు, బిసి బంధు, దళితబంధు, డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పేర్లతో పేదలను మనోభావాలను దెబ్బతీస్తుందని నామమాత్రంగ కొందరికి ఇచ్చి మిగతా వారిని మోసం చేస్తున్నట్లు విమర్శించారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి కూడ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని మోసం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చె బిఆర్ఎస్ నాయకులను, మంత్రి మల్లారెడ్డిని సంక్షేమ పథకాలు ఏవని నిలదీయాలని మైనంపల్లి హన్మంత్‌రావు ప్రజలకు సూచించారు. ధరణి పేరిట భూకబ్జాలకు పాల్పడ్డారని, అన్ని విధాలుగ మోసాలు చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి తీరుపై మండి పడ్డారు. మల్కాజ్‌గిరి, మేడ్చల్, మెదక్ ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారం చేపట్టాక కాంగ్రెస్ సత్తా చాటుతామన్నారు. ఈ ఎన్నికల్లో మేడ్చల్‌లో మల్లారెడ్డిని, మల్కాజ్‌గిరిలో రాజశేఖర్‌రెడ్డిల ఓటమిని ప్రజలు కోరుకుంటున్నారని వారి అక్రమాలకు, అవతవకలకు కొదవలేకుండా పోతుందని ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు కోరారు. ఉమ్మడి రాష్ట్ర పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతో ఉండి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. తాను ఎమ్మెల్యే టికెట్ ఆశించటం లేదని, ఎవరికి వచ్చినా వారి విజయానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి ఆగడాలు, అరాచకాలు మితిమీరుతున్నాయని, ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటర్ కళాశాలను ఏ ఒక్కటి కూడ మంజూరు చేయించలేకపోయారని విమర్శించారు. మామఅల్లుళ్లకు ఈ సారి రెండు చోట్ల ఓటమి ఖాయమని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి పట్ల విసుగుచెందారని దోపిడీ పాలన కొనసాగుతుందని, ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ టికెట్ ఎవరికి వచ్చినా ఐక్యతతో ఉంటూ గెలుపునకు కృషి చేస్తామని మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయమని నక్క ప్రభాకర్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వారితో పాటు మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్రమహిళా నాయకురాలు సరిత, జవహర్ నగర్ మాజీ సర్పంచు కె.శంకర్‌గౌడ్, కార్పోరేటర్ నిహారిక, నాయకులు రాపోలు రాములు, మాజీ జడ్పీటిసి మహిపాల్‌రెడ్డి, మండలాల,మున్సిపాల్టీల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, బి.నర్సింలుయాదవ్, బి.జైపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌యాదవ్, మరి కొందరు అధ్యక్షులు, జిల్లా నాయకులు, పలువురు మండలాల,మున్సిపాల్టీల అనుబంధకమిటీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలువురు తదితరులు పాల్గొన్నారు.

మండల సభకు మొఖం చాటేసిన సర్పంచులు

ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త: మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాన్ని సర్పంచులు, గౌరవ సభ్యులు సద్వినియోగం చేసుకుని పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి. అలాంటి సమావేశానికి సర్పంచులు హాజరుకాకుండా మొఖం చాటేయాడాన్ని ప్రజలు తప్పుబడుతున్నారు. మండల సభలో గౌరవ ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచుల సమక్షంలో ఎంపీపీ అధ్యక్షతన అన్ని శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించి ఎక్కడ ఎక్కడ లోపాలు ఉన్నాయో గుర్తించి వాటిని ఆయా శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. అలాంటి మీటింగ్‌లకు గైర్హాజరు కావడం బాధ్యతరహితంగా పలువురులు అభివర్ణిస్తున్నారు. అధికారుల తప్పిదాలతో ఇప్పటికే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీటిని మండల సభలో అధికారులతో చర్చించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉంటుంది. కానీ శుక్రవారం జరిగిన ఆమనగల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికీ 13 మంది సర్పంచులు రావాల్సి ఉండగా, కేవలం ముగ్గురు సర్పంచులు మాత్రమే హాజరై 10 మంది డుమ్మా కొట్టారు. ఎంపీపీ అనితవిజయ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, నిట్టమంగమ్మ, సరితపంతునాయక్‌లు హాజరైనారు. ఎంపీపీ అనిత మినహా మిగతా గౌరవ సభ్యులు ఇలా వచ్చి అలా కాసేపు సమయం కేటాయించి వెళ్ళిపోయారు. సీతారాంనగర్ తండా సర్పంచ్ లక్ష్మణ్, చెన్నంపల్లి సర్పంచ్ పబ్బతి శ్రీను, మంగళపల్లి సర్పంచ్ నర్సింహ్మారెడ్డిలు హాజరై పలు ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. ముఖ్యంగా చెన్నంపల్లి సర్పంచ్ పబ్బతి శ్రీను అధికారులపై మండిపడ్డారు. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులకు రావలసిన బిల్లులు రావడంలేదని లక్షలు రూపాయలు వెచ్చించి వడ్డీలు కడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ విద్యుత్ బిల్లులు కట్టడానికి కూడా సమస్య తయారైందని మండిపడ్డారు. మంగళపల్లి-చింతలపల్లి గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మాణం కొరకు 50లక్షలు నిధులు మంజూరయ్యాయని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రకటనలు చేశారని, మంజూరైన ప్రోసీడింగ్ ఇవ్వాలని మంగళపల్లి సర్పంచ్ నర్సింహ్మారెడ్డి ఎంపిడీఓను అడిగారు. ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నించరాదని ఆయన హితవు పలికారు. కాగా మండల సభలో ప్రజాప్రతినిధుల గైర్హాజరుతో సభ వెలవెలబోగా, పలు శాఖలపై తూతూ మంత్రంగా సమీక్ష నిర్వహించి ఎన్నికల కోడ్ ఉన్నందున సభను ముగిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రకటించగా అధికారులు వెళ్ళిపోయారు.

మండల సభలో సమస్యలపై అధికారులను అడుగుతున్న సర్పంచులు పబ్బతి శ్రీను, నర్సింహ్మారెడ్డి

వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా

- ప్రతి కార్యకర్త అవిశ్రాంతంగా పని చేయాలి

-బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

షాద్‌నగర్, అక్టోంబర్ 13, (ప్రభాతవార్త) : వచ్చే ఎన్నికల్లో షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అవిశ్రాంతంగా పనిచేయాలని అందుకుగాను శుక్రవారం షాద్‌నగర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సరియైన గుణపాఠం చెప్పాలంటే ప్రతి కార్యకర్త బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని, ఎమ్మెల్యే టికెట్టు ఎవరికి వచ్చిన అందరు సమిష్టిగా కలిసి పనిచేయాల్సిన సమయం అసన్నమైందని వారు అన్నారు. ఈనెల 16 వ తేదిన బూత్ స్థాయి నుంచి ఇతర కమిటీల నాయకులు పెద్ద ఎత్తున ప్రచారానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ఏబీ కాంప్లెక్స్ వద్ద బూత్ స్థాయి నుంచి అపై స్థాయి కమిటీల వరకు సమావేశమై ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై కులంకుశంగా చర్చించుకున్నా నాయకులు అందరు కలిసి ఆమోదం తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, కౌన్సిల్ సభ్యుడు చెంది మహేందర్‌రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నరసింహ్మాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి, సీనియర్‌నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్‌గుప్త పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

జగదేవ్‌పూర్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త): జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న సిహెచ్.సృజన్‌కుమార్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్లీవరాజ్ తెలిపారు. ఇటీవల ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్జిఎఫ్ అండన్-19 విభాగంలో బాలుర వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్స్ శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో నిర్వహించగా సిద్దిపేట జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని, ఈ జట్టులో పాల్గొన్న విద్యార్థి సృజన్‌కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో త్వరలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సృజన్‌కుమార్‌ను పాఠశాల పిడి అనంతరాములుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త): జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన లోకుల కిష్టయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, బిఆర్ఎస్ కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనకయ్య, గ్రామ కో-ఆప్షన్ సభ్యుడు నర్ర కనకయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల అంజయ్య, నాయకులు లింగాల రామచంద్రం, నర్ర నర్సింలు, ఐలయ్య, కనకయ్య, నర్సింలు, రమేష్, కృష్ణ, నరేష్, కరుణాకర్, శేఖర్, స్వామి, ప్రవీణ్, రామచంద్రం, వెంకటేష్ ఉన్నారు.

ప్రతి కుటుంబం ఆక్షాంక్షలను నెరవేర్చడమే లక్ష్యం

శామిర్‌పేట అక్టోబర్13,ప్రభాతవార్త : పండుగ సీజన్‌ను మరింత వేడుకగా ఆచరించుకునేందుకు ఐడిబిఐ బ్యాంక్ అక్టోబర్16,17న రిటైల్ లోన్ ఫెస్టని నిర్వహించనుంది.బ్యాంక్ అంటే స్నేహితుడిలాగా అనే బ్యాంక్ బ్రాండ్ సిద్ధాం తాన్ని మరింత విస్తరింపజేస్తూ,లోన్ ఫెస్ట్ బ్యాంక్ కస్టమర్ సెంట్రిక్ విధానం హౌసింగ్,ఆటో ,ఎడ్యుకేషన్,పర్సనల్ లోన్ వంటి అనేక రకాల లోన్‌లలో ప్రత్యేక ఆఫర్‌లను అందించనుంది.ఈ పండుగ వేడుకల సమయంలో జీవన శైలి నిర్ణయాలకు అనుకూలమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్నందున,రిటైల్ లోన్ ఫెస్ట్ ప్రతి కుటుంబానికి పునరుద్ధరించబడిన ఆకాంక్షలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉంది.

జంగారెడ్డిపల్లి సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా..కాంగ్రెస్‌లో చేరిక

తలకొండపల్లి అక్టోబర్13,ప్రభాతవార్త : పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ తండా,వెంకటాపూర్, జంఘారెడ్డిపల్లి పంచాయతీలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ....కల్వకుర్తి అభివృద్ధి మీద నేను చర్చకు సిద్ధంగా ఉన్నానని మీరు సిద్ధమని ఎమ్మెల్యేలను ప్రశ్నించారు.అభివృద్ధి అనేది కాగితాలకే పరిమితమైంది తప్ప ఎక్కడ కూడా అది జరగలేదని అన్నారు.అన్ని నియోజకవర్గ

అంగరంగవైభవంగా ప్రారంభమైన గురుకుల క్రీడోత్సవం

అంగరంగ వైభవంగా ప్రారంభమైన తెలంగాణ సాంఘిక సంక్షేమ విఐబి జోనల్ ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీలు

మొయినాబాద్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
తెలంగాణ సాంఘిక సంక్షేమ విఐబి జోనల్ ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీలు అంగరంగ వైభవంగా చిలుకూరు గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబురాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు సెక్రటరీ కె.పార్వతీ దేవి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. పోటీతత్వంతో పాల్గొని విజయం సాధించాలని సూచించారు. 11 పాఠశాలల నుంచి 995 మంది విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డా.శారదా వెంకటేష్, ప్రాంతీయ క్రీడాధికారి ఉదయభాస్కర్, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ, చిలుకూరు ఫిజికల్ డైరక్టర్ ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలి

-అసిస్టెంట్ సెక్రటరీ శ్రీదేవి

అంకుశాపూర్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ పాఠశాలలో 9 వ జోనల్ క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న అసిస్టెంట్ సెక్రటరీ శ్రీదేవి.

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:
గేలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీదేవి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని ప్రిన్సిటన్ కళాశాల ఆవరణలో శుక్రవారం 9 వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ సెక్రటరీ హాజరై మాట్లాడుతూ విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించేందుకు నిరంతరం కృషి చేయాలని తాము నిర్దేశించుకున్న లక్ష్యసాధన కొరకు తపనతో కూడిన సాధన అవసరమని అన్నారు. క్రీడాపోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు ముఖ్య అతిథిగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. క్రీడపోటీల్లో అండర్ 14 వంద మీటర్ల పరుగుపందెంలో చేవేళ్లకు చెందిన వైష్టవి గోల్డ్ మోడల్ సాధించినట్లు తెలిపారు. మేఘన అనే విద్యార్థికి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అండర్ 19 1500 మీటర్ల పరుగు పందెంలో జగద్గిర్‌గుట్ట పాఠశాలకు చెందిన హన్స్కు గోల్డ్ మోడల్ సాధించినట్లు తెలిపారు. అక్షర అనే విద్యార్థి సిల్వర్ మోడల్ సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీవో కె. నాగ కల్యాణి, డీసీవో సుధాకర్, ఆర్‌సీవో ఎన్. రజిని తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదును పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి

షాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :
వ్యవసాయాధికారులు పంటల నమోదును సర్వే నెంబర్ల వారిగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ క్లస్టర్‌లో ఏఈవో చేస్తున్న పంటల నమోదును పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సర్వే నెంబర్ల ఆధారంగా, పంటలు సాగు విస్తీర్ణం కరెక్టుగా తెలుస్తుందని, పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల కొనుగోళ్లు చేస్తుందన్నారు. రైతుల పంటల సాగు విషయంలో వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో రాజేశ్వరీ, రైతులు తదితరులు ఉన్నారు.

కోళ్లఫాంను తొలగించాలని వినతి

దౌల్తాబాద్, అక్టోబరు 13 (ప్రభాతవార్త)ః దౌల్తాబాద్ మండల పరిధిలోని గోకఫస్లాబాద్ గ్రామ శివారులో గల కోళ్ల ఫాం నుంచి వచ్చే దుర్గంధ వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామంలోని 8, 9, 10 వార్డుల పరిధిలోని ప్రజలు శుక్రవారం గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోళ్ల ఫాం దుర్గంధ వాసనతో భరించలేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అధికారులు స్పందించి కోళ్ల ఫాంను మరో స్థలంలోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలపై ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు.

బొంరాస్‌పేట్,అక్టోబర్13,ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డు గురించి బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాములుగౌడ్,అంజిలరెడ్డి పార్టీ నాయకులు పాల్గొని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.ఇంటింటి తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తుంటే ప్రజల నుండి మంచి స్పందన ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బందెయ్య,రామయ్య,సుభాన్, వెంకటయ్య, అంజయ్య,శ్రీనివాస్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్రాంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

మర్పల్లి మండలంలో కొనసాగుతున్న రాజీనామాల పర్వం

-రెండుగా చీలిన బిఆర్ఎస్
-పలువురు పార్టీ పదవులకు రాజీనామాలు

పదవులకు రాజీనామాలు చేసిన నాయకులు

మర్పల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త :
అసెంబ్లీ ఎన్నికలు ముంచుకు రావడంతో మండలంలో బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి వర్గం బయటపడుతుంది గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ముందుండి బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేసిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి గురువారం నాడుబీఆర్ఎస్ పార్టీకి రాజినామా చేయగా అదే బాటలో మండలానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు శుక్రవారం నాడు రాజీనామాలు చేశారు ఈనెల 16న వికారాబాద్‌లో జరిగే కాంగ్రేస్ భారి బహిరంగ సభలో వారు కాంగ్రేస్ పార్టీలో చేరనున్నారు ఒకప్పుడు మర్పల్లి మండలం కాంగ్రేస్ పార్టీకి కంచుకోటగా ఉన్న తెలంగాణ వచ్చాక రెండు అసెంబ్లీ ఎన్నికలో బీఆర్ఎస్ విజయానికి ప్రజలు పట్టం కట్టారు పోతే గత సవంత్సరం మర్పల్లి మండలంలోని ఒక మందిరానికి జిల్లా పరిషత్ నుండి భవన నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూరి చేసి శంకుస్థాపనకు వస్తున్న చైర్ పర్సన్ , ఒకే పార్టీకి ఎందిన ఎమ్మెల్యేను పిలువలేదని కోందరు నాయకులు చైర్మెన్ కాన్వాయ్‌ని అడ్డుకోవడంతో వర్గ పోరు ప్రారంభమైంది నాటి నుండి నేటి వరకు ఒకే పార్టీలో గ్రూపు రాజకీలు కొనసాగుతున్నాయి ఏదేమైనా తగ్గేది లేదంటూ ఒక వర్గం వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసి కాంగ్రేస్ పార్టీలో చేరనున్నట్టు సమాచారం ఏదేమైనా ఒక వర్గం బీఆర్ఎస్‌కు దూరం కావడంతో బీఆర్ఎస్‌కు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు .

పార్టీ పదవులకు రాజినామలు: శుక్రవారం నాడు మండలానికి చెందిన పలువురు పార్టీ పదవులకు రాజీనామాలు చేస్తున్నట్టు ప్రకటించారు ఎమ్మెల్యే ఎవ్వరిని పట్టించుకోకుండా పోవడంతో రాజినామాలు చేస్తున్నట్టు తెలిపారు.మండలంలో జిఆర్ఎస్ పార్టీని ముందుకు నడిపింది కొండల్‌రెడ్డి అయనకు మద్దతుగా తము రాజీనామాలు చేస్తున్నామని వారు తెలిపారు. సహకార సంఘం చైర్మెన్ ప్రవీన్‌రెడ్డి ఉపాధ్యక్షులు పసి పలువురు డైరెక్టర్లు నర్సపూర్ సర్పంచ్ దరంసింగ్ మార్కెట్ ఉపాధ్యక్షులు రామేశ్వర్ మాజి మండల యువజన సంఘం అధ్యక్షులు పట్లూర్ సురేష్ ఎపిటీసీలు సుజాత స్వప్న కిషన్ నాయక్ శోభరాణి మంజుల పాండు రంగారెడ్డి పలువురు నాయకులు తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు .

మీ ఆశీర్వాదాలే నాకు శ్రీరామ రక్ష

-మరోసారి గెలిపించండి, అభివృద్ధి ఎందో చేసి చూపిస్తా
-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

మంబాపూర్‌లో బిఆర్ఎస్ కార్యకర్తలను పలకరిస్తున్న ఎమ్మెల్యే

పెద్దేముల్, అక్టొబరు 13, ప్రభాతవార్త:
మీ అందరి ఆశీర్వాదాలే నాకు శ్రీరామ రక్ష అని, మరోసారి తనకు అవకాశం ఇచ్చి గెలిపించండి అభివృద్ధి ఎందో చేసి చూపిస్తా అని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఆత్మీయ పలకరింపులో భాగంగా శుక్రవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోబిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే అభ్యధిక నిధులు తెచ్చి తాండూరును అభివృద్ధి చేసి చూపించానని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తాండూరు రూపురేఖలు మార్చానని, అందరి మద్దతు ఆశీర్వాదాలు కావాలని అన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే అంతకు మించి అభివృద్ధి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి హాట్రిక్ సిఎంగా కేసిఆర్ అవుతారని జోస్యం చెప్పారు. కార్యకర్తలు సమిష్టిగా కృషిచేస్తే అంతిమ విజయం తమదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్, యంపిటిసి వై.శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు ప్రకాశం, బోయిని నారాయణ, వార్డు మెంబర్లు మోయిద్, హకీం ప్యాట శ్రీనివాస్, నాయకులు ధన్‌రాజ్, వాజ్‌పేయి అనంతయ్య, సాకలి దత్తు, మారెపల్లితాండా సర్పంచ్ పాండు నాయక్, మన్‌సాన్‌పల్లి రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన మహేష్ ఇటివల రొడ్డు ప్రమాదంలో గాయపడి తాండూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేష్‌ను పరామర్శించి చికిత్సఅయ్యె ఖర్చులు తానే భరిస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలి

- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

తాండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :
నవంబరు 30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఓ ప్రకటనలో మీడియాకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధి చెందుతారని భావించారని.. కానీ ప్రస్తుతం అందుకు విరుద్ధంగా అన్ని పార్టీలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 65శాతం పైగా ఉన్న బీసీలే తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీల అభివృద్ధిని ఆకాంక్షించి ప్రత్యేకంగా మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో మూడో వంతు బీసీల సంక్షేమం కోసం నిధులు కేటాయించే విధంగా మేనిఫెస్టోలో పొందుపర్చాలని తెలిపారు. రాష్ట్రంలో అన్ని కులాలకు, కార్పోరేషన్‌లు, ఫెడరేషన్‌లు ఏర్పాటు చేసి అభ్యధిక నిధులు కేటాయించేలా కార్యచరణ చేయాలని, బీసీ జనాభా ప్రకారం చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ల కొరకై అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి సిఫారసు చేసే విధంగా మేనిఫెస్టో ఉండాలని, జనగణనతో పాటు కులగణన చేసే విధంగా మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో బీసీ సమీకృత భవనాల కోసం 5ఎకరాల స్థలంతో పాటు రూ.10కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తామని హామీ ఇవ్వాలని కోరారు. అన్ని రంగాలలో బీసీలకు పూర్తి భరోసా కల్పించే విధంగా అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌కు దూరంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు

- కాంగ్రెస్ నాయకులు మనోహర్‌రెడ్డితో మంతనాలు - భవిష్యత్ కార్యచరణ త్వరలో ప్రకటిస్తామని వెల్లడి

తెలంగాణ ఉద్యమకారులు.

తాండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :
వికారాబాద్ జిల్లా తాండూరులో తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారుల బతుకులు ఆగమైపోయాయంటూ ఆవేధనతో తాండూరు నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు శుక్రవారం రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యమకారుల జీవితాల్లో ఎలాంటి ప్రయోజనాలు లేదని వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే మన బతుకులు మారుతాయని, సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందరికీ అందుతాయని, పార్టీలో నామినేటెడ్ పోస్టులు ఉద్యమకారులకు వస్తాయని భావిస్తే .. పోరాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు, ఉద్యమకారులకు భవిష్యత్తు లేకుండా పోయిందని, ఉద్యమకారుల బతుకులు ఆగమైపోయాయని ఆవేధన వ్యక్తం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్న ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు, డిసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డితో మంతనాలు జరిపారు. వారి అభిప్రాయాలను తెలియజేశారు. భవిష్యత్ కార్యచరణ త్వరలో ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సయ్యద్ ముజీబ్, ఫేరోజ్‌ఖాన్, కేశవులు, జిలానీ, ప్రకాష్ గౌడ్, లక్ష్మణచారి, వాజిద్, నర్సింలు, ఖాసిం పాషా, శాంతుకుమార్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, వెంకట్, కోళ్ల శ్రీనివాస్, మదన్, నాగేందర్, వెంకటయ్య, కమల్, నరేష్ రాథోడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా ఐదవ క్రీడా జాతర

మొయినాబాద్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
మొయినాబాద్ మండలంలోని మెథడిస్ట్ జిల్లా క్రైస్తవ సంఘం తరఫున రెవరెండ్ బి విజయరత్నం ఆధ్వర్యంలో జిల్లా ఐదవ క్రీడా జాతర శుక్రవారం నుంచి అట్టహాసంగా ప్రారంభించారు. మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా కింద ఉన్నటువంటి 29 మెథడిస్ట్ సంఘాలు, ఆయా సంఘాల్లోని యువతీ, యువకులు పెద్ద ఎత్తున క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం క్రీస్తును గురించి వాక్యోపదేశం చేశారు. డిఎస్ విజయరత్నం, హెచ్ఆర్సీ యూత్ డైరక్టర్ రెవరెండ్ జోయల్ ఇమ్మానుయేల్‌ను యువతీ యువకులు ఘనంగా సత్కరించారు. మొయినాబాద్ మెథడిస్ట్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు కాడిగల్ల ప్రణయ్ కుమార్ పోటీ తత్వం అనేది ప్రతి రంగంలో ఉంటుందని, యవ్వన దశలోనే వారు క్రీస్తు మార్గంలో నడుచుకుంటూ వారు అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి శారీరక ధారుఢ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. రెండు రోజుల పాటు జరుగుతున్న ఐదవ క్రీడా జాతరను ప్రతి ఒక్కరు తమ తమ వంతు బాధ్యతలు నిర్వహించి విజయవంతం చేయాలని ప్రణయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిఎస్ విజయరత్నం, హెచ్ఆర్సీ యూత్ డైరక్టర్ రెవరెండ్ జోయల్ ఇమ్మానుయేల్, మెథడిస్ట్ సంఘాల పాస్టర్లకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మొదటి రోజు క్రీడా జాతరలో పాల్గొనేందుకు వచ్చిన వారికి శ్రీరామ్‌నగర్ మెథడిస్ట్ సంఘం నాయకులు లంచ్‌ను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ వైస్ ప్రెసిడెంట్ నందు, కార్యదర్శి కిషోర్, ట్రెజరర్ దీపక్, నిఖిత, లూలా, నిషిత, రాహుల్, ప్రణీత్, దీపిక, యూత్ చేవెళ్ల ప్రభుచరణ్, బోడ రాహుల్, పాస్టర్లు, యూత్ సంఘాల యువకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా ఐదవ క్రీడా జాతర

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: సీఐ శివచంద్ర

ఇంపాక్టు కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐ శివచంద్ర

యాచారం, అక్టోబర్ 13 ప్రభాతవార్త
విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు క్రమశిక్షణ, విలువలు, నైపుణ్యాలు కలిగి ఉండాలని సంతోష్‌నగర్ సీఐ శివచంద్ర, కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సి. రాజకుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జయప్రసాద్‌లు పేర్కొన్నారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంపాక్టు - 2023 పేరుతో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాల్లో చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సంపాదించిన పూర్వ విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కూకుట్ల యాదయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల సహాయ సహకారాలు లేనిదే విద్యార్థుల ప్రగతి కష్టమని అభి ప్రాయపడ్డారు. ఇదే సమయంలో చిలుకూరులో జరుగుతున్న 9వ రీజనల్ స్థాయి ఆటల పోటీల్లో ఈ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియెట్ విద్యార్థి సిద్దు 5కె పరుగు పందెలో కాంస్య పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ యాదయ్య తెలిపారు.

మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతలు

మంత్రి నిరంజన్‌రెడ్డిని కలుసుకున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్‌రావు

ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని శుక్రవారం ఆమనగల్లు బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావులు మంత్రిని కలుసుకున్నారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకోగా, వచ్చే ఎన్నికలలో పార్టీ శ్రేణులు అవలంభించవలసిన విధాలను మంత్రి వివరించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వరుసగా రెండవ సారి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసేలా నిరంతరం కృషి చేయాలని మంత్రి వీరికి సూచించినట్లు బీఆర్ఎస్ నేతలు జక్కు అనంతరెడ్డి,అర్జున్‌రావులు తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రేస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్,అక్టోబర్ 13ప్రభాతవార్త
నియోజకవర్గంలోని బొల్వోనిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు,ముఖ్య నేతలు కాంగ్రేస్ పార్టీలో చేరారు.శుక్రవారం స్థానిక టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అధ్వర్యంలో వారంతా కాంగ్రేస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రేస్ కండువాలతో పార్టీలోకి సదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతు కొడంగల్ అభివృద్ధి కేవలం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమని గతంలో రేవంత్‌రెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి వార్ల విజయ్‌కుమార్,అన్నకిష్టప్ప కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,కొడంగల్ నయ్యూం, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, తార్యానాయక్, టీ.సాయిలు, దాము, రాము తదితరులు పాల్గొన్నారు.

అనాధ విద్యార్థులకు కిసాన్‌బంధు చేయూత

-టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్

అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు,దుస్తులను అందిస్తున్న టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్

కొడంగల్,అక్టోబర్ 13ప్రభాతవార్త
తెలంగాణా విద్యావంతుల వేదిక,కిసాన్ బంధు సంయుక్త అధ్వర్యంలో గత 5 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నామని టీవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రవీందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక సిద్దార్ద పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన కుటుంబ తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలకు దసరా పండుగ,బతుకమ్మ పర్వదినాలను పురస్కరించుకొని అనాధ పిల్లలకు నూతన దుస్తులు,నిత్యవసర సరుకులు, కిరాణా సరుకులను రెండు నెలలకు సరిపడా అందజేశారు.ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతు అనాధ పిల్లలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.వికారాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో గత ఐదు సంవత్సరాలుగా అనాధ పిల్లలకు,రైతు ఆత్మహత్యల కుటుంబాలకు,వివిధ పాఠశాలలకు బెంచీలు,ఇంటర్నెట్ సౌకర్యం తదితర వస్తువులను అందిస్తు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి,డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్‌లు మాట్లాడుతు కిసాన్‌బంధు,తెలంగాణావిద్యావంతుల వేదిక సభ్యులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని,ముమ్ముందు మరిన్ని సహాయ కార్యక్రమాలు విస్తరింపజేయాలని అన్నారు.కార్యక్రమంలో టీవీవీ జల్లా కార్యదర్శి బాకారం చంద్రశేఖర్,జిల్లా నాయకులు గౌరారం గోపాల్,తపస్ సంఘం నాయకులు ఇల్లూరి క్రాంతికుమార్,హరివిల్లు ఫౌండర్ మురహరి పాల్గొన్నారు.

కల్వకుర్తిలో టిడిపి పోటీ చేస్తుంది

-టీడీపీ కల్వకుర్తి కన్వినర్ యాదిలాల్

విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నేత అండేకర్ యాదిలాల్

ఆమనగల్లు, అక్టోబర్13, ప్రభాతవార్త:
వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బరిలో ఉంటుందని టీడీపీ కన్వినర్ అండేకర్ యాదిలాల్ తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీ పార్టీకీ ఘనమైన చరిత్ర ఉందని, ప్రజలు టీడీపీని ఆశీర్వధించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదిలాల్ మాట్లాడుతూ ఉమ్మడ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో తెలుగుదేశంపార్టీ చరిత్ర దాగి ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తెలుగుదేశంపార్టీకి ఎనలేని క్యాడర్ ఉన్న విషయాన్ని యాదిలాల్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఛీత్కరిస్తున్నారని, ప్రతి